మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
02 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# అక్టోబర్ 1 నా నేషనల్ బ్లడ్ డోనర్స్ డే.

**- 70 మంది ఐటిఐ విద్యార్థులుకొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ కు అందించిన రక్తదానం.**





**కొత్తగూడెం అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెంమిలియన్ ఆధ్వర్యంలో ఐటిఐ ఇన్స్ట్రక్టర్ లయన్,గబ్బేట విజయలక్ష్మ నేతృత్వంలో కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిఐ ప్రిన్సిపాల్ లయన్ గోనెల రమేష్, కొత్తగూడెం ఆర్టిఏ ఇన్స్ట్రక్టర్ లయన్ సంగం వెంకట పుల్లయ్య గారలు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఐటిఐ ప్రిన్సిపాల్ లయన్ గోనెల రమేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, సమాజ శ్రేయస్సు కోసం సేవా భావం కలిగి ప్రతి విద్యార్థి ఉండాలని ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆపదలనేటివి రకరకాలుగా వస్తూ ఉంటాయి అందులో భాగంగా రక్తహీనతతో బాధపడే వారు కోకొల్లలుగా ఉన్నారని యువత వారికి రక్తాన్ని అందించి ఆదుకోవాలని వారన్నారు. అనంతరం ఆర్టిఏ ఇన్స్ట్రక్టర్ లయన్ సంగం వెంకటాపుల్లయ్య మాట్లాడుతూ..నేను 30 సంవత్సరాల క్రితం ఐటిఐ లో ఇన్స్ట్రక్టర్ గా ఉండగా ఈ రక్తదాన శిబిరానికి అంకురార్పణ గావించడం జరిగినదని మరల ఈ కార్యక్రమానికి నన్ను అతిథిగా పిలవడం ఆనందదాయకమని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఇన్స్ట్రక్టర్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం కమిటీ వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తూ సుమారు 30 సంవత్సరాలు గడుస్తున్నా నేపథ్యంలో నాడు ఇన్స్ట్రక్టర్ గా ఉండి కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన నేను మరల ఇనిస్టిట్యూట్ కి రావడం అదృష్టంగా భావిస్తున్నానని విద్యార్థులు ఎంతో చైతన్యవంతులుగా ఉన్నారని, సమాజంలో ఎంతోమంది గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాధపడుతూ డెలివరీ సమయంలో రక్తం దొరకక మరణాలకు చేరువవుతున్నారని అలాగే నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది రక్తం పోయి మరణిస్తున్నారని అలాంటి వారికి యువకులు రక్తదానం చేసి ఆదుకోవలసిన ఆవశ్యకత బాధ్యత యువతపై ఉన్నదని వారన్నారు.

కొత్తగూడెం లైన్స్ క్లబ్ ఆఫ్ మిలియన్ వారు సేవా భావంతో చేసే ఈ కార్యక్రమం అభినందనీయమని వారు ఎప్పటికప్పుడు నిరుపేదల నిసహాయుల పక్షాన నిలిచి ఆపన్న హస్త భందిస్తున్నారని నిరంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలినీయం సేవలు కొనసాగాలని వారన్నారు, ఈ రక్తదాన శిబిరంలో 70 మంది విద్యార్థులు వివిధ గ్రూపుల రక్తాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలియనీయం సెక్రెటరీ లయన్ పగడాల నగేష్, ఆర్ సి లయన్ మండల రాజేశ్వరరావు, జి ఎం టి- కోఆర్డినేటర్ లయన్ పితాని సత్యనారాయణ, డి సి లయన్ రాయల శాంతయ్య, ఐటిఐ ఇన్స్ట్రక్టర్ ఉప్పలయ్య, ధర్మాచారి, బి అంజయ్య, శ్రీ వాణి, హేమలత, కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మా అభ్యాసం మా గర్వంమా ప్రతిభ మా భవిష్యత్తు.

**- నారాయణ స్కూల్ సత్తుపల్లిలో ఘనంగా ప్రైమరీ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ల్ సి).**









**సత్తుపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** నారాయణ స్కూల్- సత్తుపల్లిలో 1వ ,2వ తరగతి విద్యార్థుల కోసం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ల్ సి ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులే వక్తలుగా, తల్లిదండ్రులే ప్రేక్షకులుగా పాల్గొని, విద్యార్థులు తమ ప్రతిభను ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వేదికపై మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల సమక్షంలో స్వయంగా వివరించి, వివిధ కార్యకలాపాలు మరియు ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల చురుకుదనం, ఆత్మవిశ్వాసం, మాట్లాడే తీరు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఏ జి ఎం రాంకి హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి, చిన్నారులను అభినందించారు. అలాగే ఆర్ ఐ, క్రాంతి , కోఆర్డినేటర్ వినోద లక్ష్మి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను వ్యక్తపరచే అవకాశాలను కల్పించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి ఎస్ ఎల్ సి, వంటి కార్యక్రమాలు దోహద పడుతున్నాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# చర్ల మండల పీఆర్టీయూటీఎస్ నూతన కమిటీ ఎన్నిక.

**- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమిద్దాం.**








**చర్ల అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల పీఆర్టీయూటీఎస్ శాఖ నూతన కమిటీని గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్ల మండలం లక్ష్మీకాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని సీనియర్, జూనియర్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై సభ్యులు తమ సలహాలు, సూచనలు అందించారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి సంఘ నాయకులు, సీనియర్ ఉపాధ్యాయులు తమ అనుభవాలను సభ్యులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవాన్ని మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీఆర్టీయూటీఎస్ చర్ల మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎస్ఎస్ఎస్ రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా టీ. వీరభద్రరావు, సహ అధ్యక్షుడిగా పున్నం వెంకట రమణ, ఉపాధ్యక్షుడిగా ఐ. వీరమోహన్‌రావు, గౌరవ అధ్యక్షుడిగా మీడియం రామకృష్ణ ఎన్నికయ్యారు. మహిళా సంయుక్త కార్యదర్శిగా సఖినం సుజాత, మహిళా కార్యదర్శిగా ఎన్. పద్మలత, సంయుక్త కార్యదర్శిగా పలక నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. పాఠశాల సముదాయాల బాధ్యులను కూడా ఈ సందర్భంగా ఎంపిక చేశారు. నూతన అధ్యక్షుడు ఎస్ఎస్ఎస్ రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన వేతన సవరణను 2023 జూలై 1 నుంచి అమలు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల భవిష్యనిధి విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని, సంబంధిత నిబంధనలను తగిన విధంగా అమలు చేయాలని కోరారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను కూడా సకాలంలో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సకాలంలో పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యల సాధనకు కృషి చేస్తామని రవికుమార్ తెలిపారు. సభ్యులందరూ ఐక్యంగా ఉంటేనే ఉపాధ్యాయుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేస్తూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, శ్రీనివాస్, గురుమూర్తి, కాంతారావు, పలక నాగేశ్వరరావు, తాటి పాపారావు, జ్యోతి, సురేష్‌బాబు, రామకృష్ణ, రామ్మోహన్, వీరభద్రరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పైనంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధులకు సన్మానం.

**- ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు : పాగర్తి సుధాకర్.**



**నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా పైనంపల్లి గ్రామం లో వయో వృదులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వియన్నాలో 1984లో వయో వృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడిందని సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడడం జరిగింది. అన్నారు 1990, డిసెంబర్ 14న ఐక్యరాజ్య సమితి వృద్ధుల కోసం ఒక నిర్ధిష్ట ప్రణాళికను తయారుచేసి, ప్రపంచ దేశాలన్నీ వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని కోరింది. 2004లో స్పెయిన్ దేశంలో జరిగిన 86 దేశాల సమీక్షా సమావేశాలలో వృద్ధుల సంక్షేమం కోసం 46 తీర్మానాలను ఆమోదించారని,మొదటిసారిగా 1991, అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా పంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా మండల నాయకులు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, మండల ఉపాధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం.

**- ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అన్యం లక్ష్మీనారాయణకు దక్కిన అరుదైన గౌరవం.**



**కొత్తగూడెం అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేసే రిటైర్డ్ అయిన ఎంప్లాయిస్ మరియు అనేక ఉద్యమాలలో పాల్గొంటూ పోరాటాలు సాగించిన సామాజికవేత్తలు సంఘసంస్కర్తలు వయోవృద్ధులైన సీనియర్ సిటిజన్స్ సమాజానికి ఉపయోగపడుతు సామాజిక సేవలో భాగస్వాములైనా సీనియర్ సిటిజన్స్ కి సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ కి కొత్తగూడెం క్లబ్ నందు ఘనంగా సన్మానించడం జరిగింది, అందులో సింగరేణి కాలరేస్ వర్కర్స్ యూనియన్ కార్మికుల హక్కుల సాధన వారి పెన్షన్లను పునరుద్ధరించడం కోసం పోరాటాలు సాగిస్తున్న సీనియర్ ఏఐటిసి కమ్యూనిస్టు పార్టీ నాయకులు సీనియర్ సిటిజన్ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు అన్యం లక్ష్మీనారాయణని. ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు, వారి సేవలు సీనియర్ సిటిజన్ ఉపయోగపడాలని అభినందించారు. అన్యం లక్ష్మీనారాయణ లాంటి నాయకులు కమ్యూనిస్టు పార్టీలో ఉండటం నేటి యువతర కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయం అంటూ కొత్తగూడెం శాసనసభ్యులు రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష, సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు తూముల శ్రీనివాస్, ఏఐటియుసి ప్రజాసంఘాల నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం ప్రత్యేక మాక్ టెస్ట్.



**సత్తుపల్లి అక్టోబర్ 01 మీ వార్త టౌన్ రిపోర్టర్:** స్థానిక జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో డిసెంబర్ లో జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అవగాహన కొరకు శనివారం నాడు ప్రత్యేక మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"ఎన్. గోపి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఈ మాక్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కావున సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆసక్తిగల కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న యువతందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఆయన కోరారు.మాక్ టెస్ట్ జె వి ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలకు, ప్రారంభం అవుతుందని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 8919771292 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## గురుకుల పాఠశాలలో జోనల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ



**కారేపల్లి అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కారేపల్లి శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాల భవన్ లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి. అపర్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన ఆమె విద్య, వసతి,భోజనం,ఆరోగ్యం, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు. అనంతరం ఎస్ఏ 1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ పరీక్షలు సక్రమంగా జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్, కిచెన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశు ద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కల్పించాలని జోనల్ ఆఫీసర్ స్పష్టం చేశారు.

## కిష్టారంలో అమ్మ మెడికల్ షాప్ ప్రారంభం.

- తక్కువ ధరలకు మందులు గ్రామస్థులకు అందుబాటులో వైద్య సేవలు.



**సత్తుపల్లి అక్టోబరు 01మీ వార్త అర్ సి:** గ్రామీణ ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కిష్టారం గ్రామంలో ఏర్పాటు చేసిన 'అమ్మ మెడికల్ షాప్' గురువారం ప్రారంభమైంది. మెడికల్ షాప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు, కాంగ్రెస్ నాయకుడు నరుకుళ్ళ అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరై మెడికల్ షాప్ ను ప్రారంభించారు. వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న కువ్వారపు సతీష్, భవాని దంపతులు ఈ మెడికల్ షాప్‌ను ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు అవసరమైన మందులు స్థానికంగానే లభించేలా, తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందించడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలోనే మందులు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమీపంలోనే వైద్య అవసరాలు తీర్చుకునే అవకాశం కలుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ప్రారంభించిన మెడికల్ షాప్‌కు గ్రామస్థులు ఆదరణ అందించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కువ్వారపు రాజా, గోపమ్మ గ్రామ పెద్దలు నరుకుళ్ళ రవి, నరుకుళ్ళ వెంకటేశ్వరరావు (ఎన్టీఆర్), కోనపురి చిరంజీవి, గ్రామ గ్రామస్థులు పాల్గొని సతీష్, భవాని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## 12 వ జాతీయ కోయ భాషా ప్రామాణీకరణ వర్క్ షాప్ ని జయప్రదం చేయండి.



**భద్రాచలం అక్టోబర్ 01 మన మీ వార్త:** గురువారం, గిరిజన భవన్, భద్రాచలం, అక్టోబర్ 2 నుండి 6వరకు 5 రోజుల పాటు, 9 రాష్ట్రాల, 150 మంది కోయ ప్రతినిధులు పాల్గొంటున్న, 12 వ జాతీయ కోయ భాషా ప్రామాణీకరణ వర్క్ షాప్ ని జయప్రదం చేయాలని జాతీయ కన్వీనర్ మడివి నెహ్రూ పిలుపునిచ్చారు. గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 15 వేల పదాల ఆధారంగా సుమారు లక్ష పదాలు సేకరించడం జరిగింది. భద్రాచలంలో జరగనున్న 12వ వర్క్ షాప్ లో లక్ష పదాల నుండి తప్పులు సరి చేసుకుంటూ, సుమారు 15 వేల ప్రామాణిక పదాలను నిర్ధారించాల్సి ఉంది. ఫోనిటిక్స్ జత చేసి, రెండవ ప్రామాణిక డిక్షనరీని ప్రచురించాల్సి ఉంది. ఏడు రాష్ట్రాలతో మొదలైన భాషా ఉద్యమం చతిస్గఢ్లో జరిగిన 11 వ వర్క్ షాప్ లో జార్ఖండ్ రాష్ట్ర ప్రతినిధులు జత కూడారు. ఇప్పుడు భద్రాచలంలో జరిగే 12వ వర్క్ షాప్ లో అస్సాం రాష్ట్ర ప్రతినిధులు జతకడుతున్నారన్నారు. ఇది కేవలం కోయ భాష గుర్తింపు కోసం మాత్రమే చేస్తున్న ప్రయత్నం మాత్రమే కాదని, కోయ భాషా గుర్తింపు తోనే కోయ జాతి సామాజిక సాంస్కృతిక చారిత్రక గుర్తింపు, ఆత్మ గౌరవం ముడి పడి ఉంది కాబట్టే, భద్రాచలం వర్క్ షాప్ కి, తొమ్మిది రాష్ట్రాల నుండి, 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. కాబట్టి కోయ జాతి ఆత్మగౌరవ ప్రతీక కోయ భాష గుర్తింపు సాధించుకోవడం కోసం, ఆదివాసీ ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మహిళా సంఘాలు, యువజన, విద్యార్థి సంఘాలు, నాయకులు, శ్రేయోభిలాషులు, మేధావులు, రాజకీయ నాయకులతోపాటు మీడియా మిత్రులందరూ కలిసి రావాలని, చెయ్యి చెయ్యి కలిపి భుజంకాసి నిలబడాలని కోరుతున్నామన్నారు. అలానే రాష్ట్ర ప్రభుత్వం కోయ భాషకి ఎనిమిదవ షెడ్యూల్ ప్రకారం భాషా గుర్తింపు ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర, భద్రాచలం కో కన్వీనర్ పీసోడి కన్నయ్య, పాయం వెంకటరత్నం, ఇర్ప రాధాకృష్ణ మూర్తి, మహారాష్ట్ర నుండి అక్షయ్ ఆత్రం, ప్రహ్లాద్ సిడం, మధ్యప్రదేశ్ నుండి రామ దుర్వె, మల్కా కొట్నకే, దస్రత్ ఇర్పచె తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను ఒంటరితనానికి గురి చేయొద్దు.



**ఇల్లందు అక్టోబర్ 01 మీ మన వార్త:** వృద్ధులను ఒంటరితనానికి గురి చేయకుండా కుటుంబ సభ్యులు వారికి అండగా నిలవాలని ఇల్లందు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనంద్ సూచించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సింగరేణి జేకే గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల ఆనంద్ మాట్లాడుతూ వృద్ధాప్యం శాపం కాదని, జీవిత అనుభవాల పండుగ అని పేర్కొన్నారు. నేటి కాలంలో వృద్ధులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఒంటరితనం, కుటుంబ సభ్యుల నిరాదరణ అని అన్నారు. కుటుంబ సభ్యులు వృద్ధులను గౌరవిస్తూ వారితో ఎక్కువ సమయం గడిపితే వారి మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనకాలం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు వృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, బాధ్యతతో మెలగడం తల్లిదండ్రులు నేర్పించాలని సూచించారు. వృద్ధుల అనుభవాలను కుటుంబానికి మార్గదర్శకంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు విశ్వనాథం, అప్పలరాజు, యాదగిరి, సుదర్శన్ కోరి, మనోహర్, నాగేశ్వరరావు, హరి, అయిత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గర్భిణులకు చర్ల ఆసుపత్రి అండగా సకాలంలో వైద్యం అందిస్తూ ప్రాణాలకు భరోసా.

- జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవతో బలోపేతమైన మాతా శిశు సేవలు.





**చర్ల అక్టోబర్ 1: మీ వార్త ప్రతినిధి:** మారుమూల గిరిజన ప్రాంతమైన చర్లలో మాతా శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతం అవుతున్నాయి. గతంలో నెలకు సగటున మూడు నుంచి నాలుగు ప్రసవాలు మాత్రమే జరిగే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరిగే స్థాయికి సేవలు విస్తరించడం విశేషం. దీంతో చర్లతో పాటు పరిసర గిరిజన గ్రామాల గర్భిణులకు సకాలంలో మెరుగైన ప్రసూతి వైద్యం అందుబాటులోకి వచ్చింది. గత సెప్టెంబర్ నెలలో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 46 ప్రసవాలు జరిగాయి. ఇందులో 30 సాధారణ ప్రసవాలు కాగా, 16 శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాలు జరిగాయి. వీటితో పాటు ఎనిమిది అధిక ప్రమాద ప్రసూతి కేసులకు సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించారు. వీటిలో నాలుగు అధిక రక్తపోటు సంబంధిత గర్భధారణ సమస్యలు, ఒక తీవ్ర రక్తపోటు సమస్య, ఒక మావి వేరుపడిన కేసు, ఒకరికి పైగా ప్రసవాలు పొందిన గర్భిణి కేసు, ఒక క్లిష్ట ప్రసవ కేసు ఉన్నాయి.

**అత్యవసర వేళల్లో సకాలంలో వైద్యం.**
చర్ల నుంచి భద్రాచలం సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో రవాణా సమయం ఎంతో కీలకంగా మారుతుంది. గతంలో అధిక ప్రమాద గర్భిణులను అత్యవసర పరిస్థితుల్లో భద్రాచలం తరలించాల్సిన పరిస్థితులు ఉండేవి. ప్రస్తుతం చర్లలోనే అవసరమైన ప్రసూతి వైద్యం, శస్త్రచికిత్స సేవలు అందుబాటులో ఉండటంతో దూర ప్రాంతాలకు తరలింపులు తగ్గుతున్నాయి. అత్యవసర సమయంలో తొలి గంటల్లోనే వైద్య సేవలు అందించడం ద్వారా తల్లి, శిశువుల ప్రాణాలకు మరింత భద్రత కలుగుతోంది. స్థానికంగానే అవసరమైన వైద్యం అందుబాటులో ఉండటం వల్ల గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు ప్రయాణ భారం, సమయం కూడా తగ్గుతోంది.

**గర్భిణులకు స్థానికంగానే పరీక్షలు**
చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల కోసం ప్రత్యేక పరీక్షలు, స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. గర్భస్థ శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు అవసరమైన పరీక్షలు, గర్భిణుల సాధారణ ఆరోగ్య పరీక్షలు స్థానికంగానే నిర్వహించే అవకాశం ఏర్పడింది. దీంతో మారుమూల గ్రామాల నుంచి గర్భిణులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గింది.

**వైద్య బృందం సమిష్టి కృషి**
ప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక స్త్రీ ప్రసూతి వైద్య నిపుణుడు, ఒక మత్తు వైద్య నిపుణుడు ఒప్పంద ప్రాతిపదికన సేవలు అందిస్తున్నారు. ఒక చిన్నపిల్లల వైద్య నిపుణుడు క్రమబద్ధమైన సేవలు అందిస్తున్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, శస్త్రచికిత్స విభాగ సిబ్బంది సమన్వయంతో సాధారణ ప్రసవాలు, శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలతో పాటు అధిక ప్రమాద ప్రసూతి కేసులకు వైద్యం అందిస్తున్నారు.

**కలెక్టర్ ప్రత్యేక దృష్టితో మౌలిక వసతుల బలోపేతం.**
చర్ల వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను బలోపేతం చేయడంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలు కల్పించడం, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోంది. జిల్లా వైద్య సేవల సమన్వయంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబు నిరంతర పర్యవేక్షణ, చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణాధికారి డాక్టర్ సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషి వల్ల ప్రసూతి సేవలు మరింత విస్తరించాయి.

ప్రభుత్వ వైద్య సేవలపై పెరుగుతున్న నమ్మకం చర్లలో ప్రసూతి సేవలు బలోపేతం కావడంతో మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు తమ ప్రాంతానికి సమీపంలోనే సురక్షితమైన, నాణ్యమైన మాతా శిశు వైద్య సేవలు అందుతున్నాయి. ప్రసవాల సంఖ్య పెరగడంతో పాటు అధిక ప్రమాద గర్భిణుల నిర్వహణ, శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, గర్భిణుల పరీక్షలు, స్కానింగ్ సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం వల్ల చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం మాతా శిశు వైద్య సేవలకు కీలక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.

వైద్య సేవలను ప్రశంసించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. ఇటీవల 30 పడకల చర్ల ఆసుపత్రి భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మారుమూల ప్రాంతంలో చర్ల ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవల గురించి స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు. చర్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రసూతి సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం గర్భిణులు, శిశువులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. "దూరం తగ్గింది.. వైద్య భరోసా పెరిగింది" అన్నట్టుగా చర్లలో బలోపేతమైన మాతా శిశు వైద్య సేవలు గిరిజన ప్రాంత ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచుతున్నాయి.

# చర్లలో 11 మంది విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక నగదు.

- రూ.66,500 విలువైన ప్రోత్సాహకాలను అందజేసిన అధికారులు.



**చర్ల అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థులకు గురువారం రూ.66,500 విలువైన విద్యా ప్రోత్సాహక నగదును అందజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కనపర్తి ఈదయ్య, మండల విద్యాధికారి పరిటాల వెంకటరమణ విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. లింగాపురం గ్రామానికి చెందిన ఎస్.ఆర్. అర్జున్, తన సహ విద్యార్థుల సహకారంతో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందులు వారి విద్యాభ్యాసానికి ఆటంకం కాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి విద్యా ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో తోడ్పాటును అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని అన్నారు.
విద్యార్థులకు అందించిన ఈ ప్రోత్సాహకాలు వారి చదువుకు ఉపయోగపడటంతో పాటు, మరింత పట్టుదలతో విద్యను కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.
భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి విద్యా ప్రోత్సాహకాలను కొనసాగిస్తామని వెల్లడించారు.
విద్యార్థుల విద్యాభివృద్ధికి వ్యక్తులు, సంస్థలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం కుట్రల వలనే బిజెపి గెలుపు.

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే.
- నిర్వీర్యమవుతున్న రాజ్యాంగ వ్యవస్థలు.
- సిపిఐ నేత బాగం.
- కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆందోళన.

**ఖమ్మం అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** ఎన్నికల సంఘం కుట్రలు, కుతంత్రాల కారణంగానే 2024లో బిజెపి అధికారంలోకి వచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. భారత ఎన్నికల సంఘం బిజెపి అనుబంధ సంస్థగా మారిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రధానా ధికారి జ్ఞానేషకుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి -అమిత్షా పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని నినదించారు. ఆందోళనను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఇప్పటికే సిబి, సిబిఐ, ఈడి లాంటి సంస్థలను రాజకీయ అవసరాలకు వినియోగించు కుంటున్న బిజెపి ఎన్నికల సంఘాన్ని సైతం తన గెలుపు కోసం వాడుకుంటుందన్నారు. ఒక పక్క సమగ్ర సవరణ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని, తొలగింపులో రాజకీయ వివక్ష పాటించి బిజెపియేతర పార్టీల ఓట్లను తొలగించారని అందుకే బిజెపి గెలిచిందని హేమంతరావు తెలిపారు. మరణించిన వారి, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారి ఓట్లను -తొలగిస్తే తమకు అభ్యంతరం లేదని కానీ అర్హులైన వారి ఓట్లను రక రకాల కారణాలతో తొలగిస్తున్నారన్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలు ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం తెచ్చిపెడుతుందన్నారు. బిజెపి మొత్తంగా భారతరాజ్యాంగాన్ని మార్చివేసి తన అనుకూల రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని హేమంతరావు తెలిపారు.






ప్రధాని మోడీ, అమిత్ షాలకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదన్నారు. కార్పొరేట్ శక్తులు దేశ సంపదను దోచుకుంటున్నాయని అటువంటి శక్తులను కాపాడేందుకు మాత్రమే మోడీ పని చేస్తున్నారన్నారు. ఎన్నికల సంఘం సహకారంతో గెలుపొందిన మోడీకి పాలించే అర్హత లేదని హేమంతరావు తెలిపారు. జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, -సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, రవి, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, ఆనందరావు పాల్గొన్నారు.

# నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే... సందర్భంగా సిఆర్పిఎఫ్ బెటాలియన్ క్యాంపులలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు.

- రక్తదాన శిబిరాలలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాల్గొన్న యువ డాక్టర్ గోపాలకృష్ణ సిబ్బంది.
- రక్తదానం చేసిన సిఆర్పిఎఫ్ జవాన్ లు.

**భద్రాచలం అక్టోబర్ 01 మన మీ వార్త:** గురువారం నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా భద్రాచలం సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్, ఎటపాక 212 సిఆర్పిఎఫ్ బెటాలియన్ క్యాంప్.. కలివేరు 151 బెటాలియన్ సిఆర్పిఎఫ్ క్యాంపులలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ మూడు శిబిరాలలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి యువ డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని విజయవంతంగా సిఆర్పిఎఫ్ జవాన్ ల వద్ద నుంచి మొత్తం 59 యూనిట్ల రక్తం కలెక్ట్ చేయడం జరిగింది... ఈ సందర్భంగా డాక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయడం అనేది ఆరోగ్యానికి ఎంతో మంచిదని... మీరు ఇచ్చే రక్తం ఎంతోమంది పేద రోగులకు, వారి ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడుతుందని ఇంత గొప్ప కార్యాన్ని తలపెట్టిన సిఆర్పిఎఫ్ అధికారులకు, జవాన్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఇంత గొప్ప కార్యక్రమంలో





పాల్గొనడం డాక్టర్ గా నా అదృష్టం ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ బ్లడ్ క్యాంపులలో కలివేరు151 సీఆర్పీఎఫ్ బెటాలియన్ క్యాంపులో 22 యూనిట్లు, మరియు 141 భద్రాచలం సిఆర్పిఎఫ్ బెటాలియన్ క్యాంపులో 21 యూనిట్లు.. 212 ఎటపాక సిఆర్పిఎఫ్ బెటాలియన్ క్యాంపులో 16 యూనిట్లు మొత్తం మూడు క్యాంపులు కలిపి 59 యూనిట్ల బ్లడ్ కలెక్షన్ వచ్చిందని... వీటన్నిటిని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు తరలించి పేద ప్రజల కోసం ఉపయోగిస్తామని డాక్టర్ గోపాలకృష్ణ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో భద్రాచలం బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్, ఆస్పత్రి నర్సులు, సిఆర్పిఎఫ్ అధికారులు మరియు జవాన్లు పాల్గొన్నారు...

# సింగరేణి లాభాలను ప్రకటించి నికర లాభాల నుండి 40శాతం బోనస్ ఇవ్వాలి.

- జి ఎల్ బి కే ఎస్ ఐఎఫ్టియు జనరల్ సెక్రెటరీజే సీతారామయ్య.

2026 మార్చితో ముగిసిన ఆర్థిక సం.రంలో సింగరేణి సంస్థ వచ్చిన లాభాలు ప్రకటించక అనుమానాలకు దారితీస్తుందనీ వెంటనే వార్షిక లాభాలను ప్రకటించాలని దానిపై 40 శాతం పర్మినెంట్ కార్మికులకు,10 శాతం కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని జి ఎల్ బి కే ఎస్ ఐఎఫ్టియు జనరల్ సెక్రెటరీ జే.సీతారామయ్య డిమాండ్ చేశారు. సంస్థ మనుగడలో లాభాలలో కీలక పాత్రను వారు పోషిస్తున్నారని అందువల్ల కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.
గురువారం ఐఎఫ్ టియు కార్యాలయంలో గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(జిఎల్ బికేఎస్) ఇల్లందు బ్రాంచి కమిటీ సమావేశం కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ సింగరేణిలో రోజువారి ఉత్పత్తి టార్గెట్ పెట్టి కార్మికులపై పనివత్తిడి పెంచి ఉత్పత్తిని తీశారని, ప్రతిరోజూ ఏరియాలవారిగా రిపోర్టులు తీసుకునే యాజమాన్యం ఏడు నెలలు కావస్తున్నా లాభాల ప్రకటన విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందనిఅన్నారు.
సింగరేణి సంస్థలో 40 వేల మంది గని కార్మికులతో పాటు 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు కష్టపడితేనే సంస్థకు లాభాలు వచ్చాయని అందువల్ల కాంట్రాక్టు కార్మికుల బోనసు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టు కార్మికుల బోనస్ కోసం ఐ ఎఫ్ టి యు కోట్లాడిందని ఆయన తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా 2023 నవంబ ర్ లో అన్ని కార్మికసంఘాల నాయకులతో మాట్లాడి జాయింట్ లెటర్ ను ఇచ్చి బోనస్ సాధించామని గుర్తుచేశారు.కాంట్రాక్టు



కార్మికుల శ్రమను గుర్తించి యాజమాన్యం,ప్రభుత్వం లాభాలలో వారికి 10 శాతం బోనస్ ఇవ్వాలని సీతారామయ్య డిమాండ్ చేశారు.
సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.సారంగపాణి, రాసుద్దిన్, ప్రసాద్, నాగేశ్వరావు, బయ్యా వరప్రసాద్, రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయయంతంగా ముగిసిన ఏ.ఐ.కె. ఎం. ఎస్ అఖిల భారత మహాసభ.

**ఖమ్మం అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం లో ఏఐకేఎంఎస్ మహాసభ ముగిసింది. పోరాటపటిమ గల ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిస్తూ, గత బృందంతో కొత్త నాయకులు నాయకత్వం వహించనున్నారు. ఫాసిస్ట్ దాడులు, కార్పొరేట్ దోపిడీ, భూస్వాముల అణచివేతను తిప్పికొట్టడానికి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘటితం కావాలని రైతులను ప్రేరేపించాలని కొత్త అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన ఉద్యమాలను నిర్మించాలి. ఎరుపు రంగు నేపథ్యంలో ఆకుపచ్చ గీత, నాగలి, కొడవలితో కూడిన కొత్త జెండాను 4వ మహాసభ ఏఐకేఎంఎస్ మహాసభ ఆమోదించింది. అనేక రైతు సమస్యలు, నీటి సంక్షోభం తీవ్రత, అప్రజాస్వామిక చట్టాల రద్దు, సీఈసీ జ్ఞానేస్ కుమార్కి శిక్షించాలని తీర్మానాలు ఆమోదించింది. ఏఐకేఎంఎస్ 4వ మహాసభ నిన్న రాత్రి సుమారు 8.30 గంటలకు కామ్రేడ్ అజ్మీర్ సింగ్ హాల్ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో ముగిసింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కామ్రేడ్ నిర్భయ్ సింగ్ దుడికే, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.వి. చలపతి రావు తమ భుజాలపై మోపబడిన బాధ్యతలను వినయంగా స్వీకరిస్తూ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామీణ భారతదేశ దోపిడీకి సంబంధించిన మూల సమస్యల పట్ల తమను తాము పునఃసమీక్షించుకోవాలని వారు అగ్రగామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, తమ పనితీరును మార్చుకుని, జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన, పోరాటపటిమ గల ఉద్యమాలను నిర్మించేందుకు భూమిలేనివారు, వ్యవసాయ కార్మికులు, చిన్న, మధ్యతరహా రైతులను సంఘటితం చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్–బీజేపీ, ఇతర డబుల్ ఇంజన్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులపై చేస్తున్న ఫాసిస్టు దాడులను ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారా మాత్రమే తిప్పికొట్టగలమని వారు అన్నారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, ఆహార శుద్ధి, నిల్వ, మార్కెటింగ్ రంగాల నుండి అన్ని కార్పొరేషన్లు, దేశ, విదేశీ బహుళజాతి, కార్పొరేట్ సంస్థలను నిషేధించాలనే తమ డిమాండ్ను వారు నొక్కి చెప్పారు. ఈ నూతన సామ్రాజ్యవాద ధోరణి, రైతులపై భూస్వాముల దాడులను మరింతగా ప్రోత్సహించిందని, తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయల రైతుల పోరాటాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు.రైతుల పోరాటానికి ఐక్య సంస్థగా ఎస్కేఎం అభివృద్ధిని ప్రశంసిస్తూ, వరి ధన్యానికి కేవలం 3 శాతం, గోధుమలకు ఒక శాతం కంటే తక్కువ మాత్రమే ధర పెంచడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు.
అంతకుముందు జరిగిన సమావేశం, కామ్రేడ్స్ఆశిష్ మిట్టల్, సుధాకర్లను ఉపాధ్యక్షులుగానూ, కామ్రేడ్లు బాలచంద్ర, రమీందర్ సింగ్లను కార్యదర్శులుగానూ, కామ్రేడ్ చిట్టిపాలో వెంకటేశ్వర్లుని కోశాధికారిగా, కామ్రేడ్స్ వి. వెంకట్రామయ్య, గౌనీ ఐలయ్య, సుశాంతో ఝా, దేబాజిత్ చౌదరి, శంభు ప్రసాద్, ధరంపాల్ సింగ్, జెడ్.పి.ఎస్.సి. నుండి కామ్రేడ్ ముఖేష్ మలౌత్లను సభ్యులుగా కలిగిన 15 మంది సభ్యుల కేంద్ర కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకుంది. వ్యవసాయ పోరాటాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ సమావేశం తన జెండాను మార్చడం ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చింది. ఆమోదించిన కొత్త జెండాలో ఎడమవైపున ఆకుపచ్చ పట్టీపై నిలువుగా ఏఐకేఎంఎస్ చిహ్నం, వెడల్పాటి ఎర్రటి ఆధారంపై రైతులు, వ్యవసాయ కార్మికుల సాంప్రదాయ చిహ్నాలైన నాగలి, కొడవలి ఉన్నాయి. కార్పొరేషన్ల దాడులు తీవ్రతరం అవుతున్న కొద్దీ, పోరాటాలలో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ భాగస్వామ్యం పెరగడం ఖాయమనీ, పోరాటంలో ఇరు వర్గాల ఐక్యతకు జెండా ప్రతీకగా నిలవాలనే వాస్తవాన్ని గుర్తించి ఈ జెండాను రూపొందించారు. ఈ సమావేశం 17 తీర్మానాలను పరిశీలించి, రాబోయే పోరాటాలకు మార్గనిర్దేశం చేసేందుకు వాటిని ప్రత్యేక అంశాలుగా అమోదించింది.వీటిలో పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకత కరువు, వరదల శాస్త్రీయ నిర్వహణకు మద్దతు కెన్ బెట్వా నదుల అనుసంధానానికి వ్యతిరేకత రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సమస్యను పరిష్కరించడం, నదీతీర ప్రాంతాల సూత్రాన్ని అమలు చేయడం, వ్యవసాయ వాతావరణ మండలాలకు అనుగుణంగా పంటల సరళిని మార్చడం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ముఖ్యంగా అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించడం ఈ 20 పెట్రోల్ కోసం ఆహార ధాన్యాల నుండి ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడాన్ని వ్యతిరేకించడం కొనుగోలుకు హామీ ఇస్తూ సి2 50 శాతం వద్ద కనీస మద్దతు ధర ఎం.ఎస్.పి అమలు వ్యవసాయ కార్మికులతో సహా రైతులందరికీ రుణమాఫీ, ఆత్మహత్యలను ఆపడం; పేదరికాన్ని తగ్గించామన్న ప్రభుత్వ తప్పుడు వాదనలను ఖండించడం; గల్ఫ్, ఇరాన్, గాజా, లెబనాన్, సిరియాలపై సామ్రాజ్యవాద యుద్ధాలనూ, ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్నీ ఖండించడం పెరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా, యూఏపిఏ, ఎన్ఎస్ఏ వంటి నల్ల చట్టాలను రద్దు చేయడం, వాటి కింద నిర్బంధంలో ఉన్న ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయడం భూ గరిష్ఠ పరిమితిని తగ్గించి, పేదలకు భూమిని పంపిణీ చేయడం వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించడం వంటివి ఉన్నాయి. కార్పొరేట్ జోక్యం, ఆధిపత్యాలకు వ్యతిరేకంగా బలవంతపు నిర్వాసితానికి వ్యతిరేకంగా అటవీ హక్కుల అమలు కోసం, ఈ చట్టాల కింద గ్రామ సభల అధికారాలను నిరాకరించే ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఎంఎండిఆర్ చట్టానికి సవరణలకు వ్యతిరేకంగా అలాగే, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తొలగించి అరెస్టు కోసం చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది.సుమారు 100 మంది వాలంటీర్లు రోజుల తరబడి చేసిన కృషిని అభినందిస్తూ ప్రతినిధులందరూ గట్టిగా చప్పట్లు కొట్టి వారిని వేదికపైకి ఆహ్వానించడం, ఆ తర్వాత అరుణోదయ బృందం కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్' గీతాన్ని ఆలపించడంతో ఈ మహాసభ ముగిసింది.ఈ విలేకరుల సమావేశంలో జాతీయ డుడికె నిర్భయ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు జాతీయో ఉపాధ్యక్షులు టి సుధాకర్ ఆశిష్ మిట్టల్, జాతీయ కార్యదర్శి రవీందర్ సింగ్ పాటియాల, జాతీయ కార్యవర్గ సభ్యులు వి వెంకట్రామయ్య, గోని ఐలయ్య, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత తమ్మి శెట్టి కి ఘన సన్మానం.

**కారేపల్లి అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత" రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు" అందుకున్న తమ్మిశెట్టి శ్రీనివాస్ కు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి ఆధ్వర్యములో అధ్యాపకులు,



అధ్యకేతర సిబ్బంది విద్యార్థులు సంయుక్తంగా గురువారం అభినందన సభ నిర్వహించారు. శాలువ కప్పి మెమెంటోను అందజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్ చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర అవార్డు రావడం అభినందనీయ మన్నారు. నేడు చరిత్ర అధ్యాపకుడిగా విద్యార్థులకు అందిస్తున్న సేవలు మరువ లేనివి అన్నారు. చరిత్ర బోధన కష్టతరమైన విద్యార్థులకు సులభరీతిలో బోధిస్తూ చేస్తున్న కృషి కి గుర్తింపుగా రాష్ట్ర అవార్డు రావడం ఎంతోమందికి స్ఫూర్తిని కలిగిస్తుంది అన్నారు. మునుముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టి జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రీ, అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీందర్, శాంతి నగర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు గారు, చర్ల ప్రిన్సిపల్ నరేందర్, టి ఐ జి ఎల్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిపి గణేష్, టేకులపల్లి ప్రిన్సిపల్ పవన్, జిల్లా హౌసింగ్ బోర్డు అధ్యక్షులు శేషు ప్రసాద్, గసుధారాణి, వేణు, దుర్గా ప్రసాద్, పార్థసారథి యాకయ్య, వనిత బాబురావు, రాంబాబు, లక్ష్మీనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమల రావు

**కారేపల్లి అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం -18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమల రావు కోరారు. మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో గురువారం మాట్లాడుతూఅర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం



ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం 18ను సమర్పించి తమ పేరును సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.
దరఖాస్తు సమయంలో వ్యక్తిగత వివరాలు, చిరునామా, విద్యార్హత వివరాలతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తును సబ్మిట్ చేసే ముందు నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించాలని, దరఖాస్తు అనంతరం వచ్చే ఎకనాలెడ్జ్మెంట్ నెంబర్ తీను భద్రపరుచుకుని దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలని సూచించారు.గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం పొందుతారు అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు గుడిపూడి తిరుమల రావు కోరార.

## పోషకాహార మాసంలో పౌష్టికాహారం తప్పనిసరి

**నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** పోషకాహార మాసాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరుట్లగూడెం అంగన్‌వాడీ కార్యకర్త బచ్చలకూరి నిర్మల సూచించారు. గ్రామంలోని



అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చలకూరి నిర్మల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజూ సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతతో పాటు పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించడంతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, గ్రామ పెద్దలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు.

- పంచాయతీ అభివృద్ధిలో పూర్తి సహకారం.
- కక్ష సాధింపు చర్యలు ఏమీ లేవు.
- బీఆర్ఎస్ నేత బానోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** నాపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని పంచాయతీ అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని బజ్జతండా మాజీ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక గ్రామ పెద్దలతో కలిసి రాందాస్ నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజలకు దూరం కాకుండా వారి మధ్యనే ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సర్పంచ్‌పై తనకు ఎలాంటి కక్ష సాధింపు లేదని, కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. విభేదాలను రాజకీయ రంగు పులిమి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. తాను ఎవరినీ కించపరిచే విధంగా వ్యవహరించలేదని, తనపై చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చిన్నచిన్న తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవకాశం కల్పించారని రాందాస్ నాయక్ తెలిపారు. ఆ అభిమానంతో యువకులు గ్రామాలలో జరిగే కొన్ని కొన్ని ఉత్సవాలలో కేసీఆర్ పాటలు పెట్టి డ్యాన్సులు చేస్తున్నారన్నారు.గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని,రాజకీయ కక్షలు,వ్యక్తిగత ఆరోపణలకు స్వస్తి పలకాలని కోరారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గ్రామస్తులు భాస్కర్, అజ్మీరా కుమార్, మంగ్యా, రవి, దేవా, హరి, సాగర్, నవీన్, లక్ష్మణ్, వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేరమ్మ దేవాలయ నిర్మాణానికి మంత్రి రూ.3 లక్షల విరాళం.



**నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాలో నూతనంగా నిర్మించనున్న సేవాలాల్,మేరమ్మ యాడి దేవాలయాల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.3 లక్షల విరాళం అందజేశారు. తండాలో దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు మంత్రి ముందుకు రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మంత్రి తన శిబిర కార్యాలయంలో స్థానిక సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తికి రూ.3 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయాల నిర్మాణానికి మంత్రి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మంగాపురం తండాలో సేవాలాల్,మేరమ్మ యాడి దేవాలయాల నిర్మాణం చేపట్టడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా అందుబాటులోకి రానున్నాయని వారు పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించేందుకు మంత్రి ముందుకు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గాదేవి ఠ శరన్నవరాత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం..



**ఇల్లందు అక్టోబర్ 01 మన మీ వార్త:** పట్టణంలోని 24 ఏరియా సెంటర్ లో గురువారం శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏరియా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముందు పాల కర్ర నాటి ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమం చేయడం సిద్ధాంతం ఈ కార్యక్రమం ని ఏరియా ఆడపడుచులు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 24 ఏరియాలో గత ఏడాది నుండి ప్రారంభమైన ఈ శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది అదే స్ఫూర్తితో రెండో ఏడాది సైతం భక్తులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో నవరాత్రి ఉత్సవాలను సైతం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పోషణ మాసంపై తల్లులకు అవగాహన.




**సత్తుపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి పోషణ మాసం సందర్భంగా సత్తుపల్లి అంగన్‌వాడీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రాజెక్టు స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సిడిపివో బౌరిశెట్టి సత్యవతి సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తల్లులకు పోషణ మాసం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పదిహేను మంది గర్భిణులకు శ్రీమంతం, పదిహేను మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.తల్లి గర్భం దాల్చిన నాటి నుంచి శిశువుకు రెండేళ్లు నిండే వరకు ఉండే వెయ్యి రోజుల ప్రాముఖ్యత, ఈ కాలంలో తీసుకోవాల్సిన పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించే అంగన్‌వాడీ ప్రీ-స్కూల్ కార్యక్రమాలను వివరిస్తూ ప్రీ-స్కూల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపివో సత్యవతి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కమల్ మిత్ర మోటార్స్‌లో పల్సర్ 125/150 బైక్‌ల ఆవిష్కరణ.





**సత్తుపల్లి అక్టోబర్ 01 మీ వార్త అర్ సి:** కమల్ మిత్ర మోటార్స్ సత్తుపల్లి ఆధ్వర్యంలో గురువారం పల్సర్ 125/150 బైక్‌లను సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమల్ మిత్ర మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ రహమత్ పాషా, మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం కమల్ పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైక్ ప్రత్యేకతలను కమల్ మిత్ర మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ రహమత్ పాషా వివరించారు. కొత్త పల్సర్ బైక్‌లో ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు మోనోషాక్ సస్పెన్షన్, మూడు రైడ్ మోడ్‌లు( రైన్ మోడ్, స్పోర్ట్స్ మోడ్, రోడ్ మోడ్), 5 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, గూగుల్ మ్యాప్స్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. బైక్ బుకింగ్స్ ప్రారంభమైనట్లు, వినియోగదారుల కోసం టెస్ట్ డ్రైవ్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. డౌన్ పేమెంట్ రూ.9,999 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.షోరూమ్‌కు వచ్చి బైక్‌ను టెస్ట్ డ్రైవ్ చేసే ప్రతి 50 మందికి లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తున్నట్లు మహమ్మద్ రహమత్ పాషా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బైక్ కొనుగోలు చేయాలని ఆసక్తి ఉన్నవారు షోరూమ్‌ను సందర్శించి బైక్ వివరాలు తెలుసుకోవాలని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు.బైక్ ఆవిష్కరణ సందర్భంగా మొదటి 50 మంది టెస్ట్ డ్రైవ్‌లో పాల్గొన్న వారిలో లక్కీ డ్రా నిర్వహించారు. సీఐ తుమ్మలపల్లి శ్రీహరి చేతుల మీదుగా నిర్వహించిన డ్రాలో పెనుబల్లికి చెందిన కుంటపత్తి కిషోర్ విజేతగా నిలిచారు. ఆయనకు కమల్ మిత్ర మోటార్స్ ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన బహుమతిని అందజేశారు.

# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- కారేపల్లిలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం, 50 పడకల ఆసుపత్రి నిర్మించాలి.
- గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.
- జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం.



**కారేపల్లి అక్టోబర్ 01 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన కారేపల్లి లో గురువారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభకు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరగాలంటే తండాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన తండాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కారేపల్లి మండల కేంద్రంలో ఎకరం భూమిని కేటాయించి సేవాలాల్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానించింది. విద్య, వైద్య రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నందున గిరిజనులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ నాయక్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జామారావు, సిఐటియు మండల కన్వీనర్, కే నరేంద్ర సంఘ నాయకులు బానోతు బన్సీలాల్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, వాంకుడోత్ రాందాస్ నాయక్, భూక్య రమేష్, తోపియా నాయక్, మాలోతు బాలునాయక్, వానతో శ్రీనివాస్ నాయక్, ధరావత్ వినోద్ నాయక్,మాలోతు బాలు బానోత్ శ్రీను భూక్య రాంబాబు, వాంకుడు రాందాస్ నాయక్, ధరావత్ రవికుమార్, బానోత్ వెంకటేశ్వర్లు, అజ్మీర రామదాసు, ధరావత్ వినోద్, కుమార్, మాలోత్ శ్రీను, భూక్య రమేష్, అజ్మీర శ్రీను, వాంకడోత్ బాబురావు, రవి నాయక్, వాంకడోత్ ధడ సింగ్, నునావత్ వెంకన్న, కిషన్ భూక్య, రాజేష్, బానోత్ రాజేష్, బానోత్ బాల తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల అనుభవాలు సమాజానికి అమూల్య సంపద.





- పెద్దల సంఘంలో ప్రతి వృద్ధుడు భాగస్వామి కావాలి.
- ఏపీఎం సురేంద్రబాబు.

**నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లి మదర్ తెరిసా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆత్మీయంగా సత్కరించి, శాలువాలతో గౌరవించారు. కార్యక్రమంలో మండల ఏపీఎం సురేంద్రబాబు మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలు,వారి జీవిత పాఠాలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. ప్రతి వృద్ధుడు పెద్దల సంఘంలో చేరి, సంఘటితంగా ఉంటూ తమ హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.వృద్ధుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వృద్ధులను ఘనంగా సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమను ఆత్మీయంగా గౌరవించడంపై వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీసీలు పెదపాక వెంకటేశ్వరరావు, మల్లయ్య,వెంకటేష్, అచ్యుత,నాగేంద్ర, పార్వతీభాయ్, శ్రీశక్తి--2 వీవో ఓబీ సభ్యులు కళావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్ల మంజూరు..
- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి.



**నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి పేద ప్రజల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తోందని గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి అన్నారు. గురువారం నేలకొండపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు కర్ల పూజారాణి ఇంటి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కన్నారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులైన పేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం ఎంతో ప్రయోజనకరమన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తిగుళ్ల భవాని, మేకల అర్జున్, చెరుకుపల్లి రాజేష్, చెరుకుపల్లి ఉపేందర్, వడ్లమూడి నరసయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కర్ల అశోక్, కుమ్మరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ కుట్టులో తేడాలుంటే సహించేది లేదు





- విద్యార్థులకు నెలాఖరులోగా రెండు జతల ఏకరూప దుస్తులు అందించాలి
- జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె. రవిబాబు హెచ్చరిక

నేలకొండపల్లి అక్టోబర్:01 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెలాఖరులోగా రెండు జతల ఏకరూప దుస్తులు తప్పనిసరిగా అందించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి కె. రవిబాబు అధికారులను ఆదేశించారు. దుస్తుల కుట్టులో నాణ్యత లోపాలు, తేడాలు ఉంటే ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గురువారం మండలంలోని నాచేపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణం అవసరమని జిల్లా విద్యాశాఖాధికారికి నివేదించారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఐకేపీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలకు ఏకరూప దుస్తుల సరఫరాలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులు అందించాలని స్పష్టం చేశారు.

దుస్తుల కుట్టులో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై పలు ప్రాంతాల నుంచి విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. లోపాలను వెంటనే సరిచేసి, విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏకరూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం. యర్రయ్య, ఐకేపీ ఏపీఎం కట్టా సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ కుమారుడు లికిత్ సాయి మృతి కి నివాళులు అర్పించిన సీఐటీయూ జిల్లా నాయకులు.





- సాయి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి.
- తను మరణించినా, మరొకరికి చూపును ఇవ్వనున్న సాయి లికిత్.

**కొత్తగూడెం అక్టోబర్ 1 మీ వార్త ఆర్ సి :** కళ్ళను దానం చేస్తూ .. సంతకం చేసిన తల్లి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రుక్మిణి అందరికీ ఆదర్శం. చండుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో బుధవారం నాడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన లికిత్ సాయి మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సిఐటియు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సందర్శించిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి ,జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ ,చంద్రుగొండ సిఐటియు మండల కార్యదర్శి వెంకట చారి, ఉన్నారు ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ సాయి తల్లి అయిన రుక్మిణి సీఐటీయూ యూనియన్ ఆశా వర్కర్స్ యూనియన్ పోరాటాల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సీఐటీయూ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సాయి లికిత్ మరణం తో తల్లి రుక్మిణి ఒంటరి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి అందిన కొడుకకు తల్లికి దూరము అయిన సంఘటన తల్లి గుండె తట్టుకోలేని స్థితి ఉందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సాయి లికిత్ మరణానికి కారణమైన లారీ డ్రైవర్ ను కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అయ్యన్న పాలెం గ్రామంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారన్నారు. ప్రమాదాలకు కారణంగా ఉన్న ప్రాంతాల్లో లైటింగ్, స్పీడ్ బ్రేకర్ లు వేపించాలని అన్నారు. కళ్ళను దానం చేస్తూ .. సంతకం చేసిన తల్లి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రుక్మిణి అందరికీ ఆదర్శం. ఒకవైపు కొడుకు మరణించాడని బాధతోని దిగమింగలేని ఆవేదనతో ఏడుస్తూ తన కొడుకు మరణించినా సరే మరొకరికి తన కళ్ళను ఉపయోగించి ,మరొకరికి వెలుగును పంచేలా చేయాలని కళ్ళను దానం చేస్తూ సంతకం చేసిన సందర్భంలో ఒక్కసారిగా చుట్టూ ఉన్న, కుటుంబ సభ్యులు, ప్రజలు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఆనందంతో.. తల్లి రుక్మిణి తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలిపారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం.





- సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు.

ఖమ్మం, అక్టోబర్ 01,మీ వార్త ప్రతినిధి.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం--2026 ను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలోని స్థానిక టీటీడీసీ భవనం లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 400 మంది వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డిఆర్డిఓ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ,వృద్ధుల సంక్షేమం, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వృద్ధుల అనుభవాలు సమాజానికి ఎంతో విలువైనవని, వారి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.అనంతరం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వృద్ధులతో ఆనందాన్ని పంచుకున్నారు. వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను శాలువాలతో సన్మానించి, వారికి గొడుగులను బహుమతులుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వృద్ధుల హక్కులు, ఆరోగ్యం, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు తమ జీవిత అనుభవాలను పంచుకుని, తమ కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల, ఐసిడిఎస్ అధికారులు,సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు,డీపీఎం పోలేపొంగు.ఆంజనేయులు,ఏపీఎం వై .పద్మలత,సీసీ కె.వీరభద్రం, సి ఓ. నవీన్,అడ్మిన్ అసిస్టెంట్ యస్. పూర్ణిమ జిల్లా సమాఖ్య అధ్యక్షులు కుక్కల సంధ్య ,కార్యదర్శి విజయ, కోశాధికారి సుమాంజలి, జడ్.ఎస్ మేనేజర్ రత్నాకర్,కాలేజీ సిఓ నాగమణి, టి .మధు, సిసియస్ వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.వృద్ధుల పట్ల గౌరవం సమాజం యొక్క బాధ్యత అనే సందేశంతో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఖమ్మం పోషణ మాసం వారోత్సవాలు.

- ముఖ్య అతిథులుగా సీడీపీఓ భద్రమ్మ, మాజీ కార్పోరేటర్లు రాపర్తి శరత్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం.

ఖమ్మం, అక్టోబర్ 01,మీ వార్త ప్రతినిధి.





ఖమ్మం పోషణ మాసం వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలోని ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ ద్వారకానగర్ సెక్టార్, ఖురహాన్ పురం సెక్టార్లలోని 20మంది గర్భినీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా సీడీపీఓ భద్రమ్మ, మాజీ కార్పోరేటర్లు రాపర్తి శరత్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేశారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించారు. అనంతరం గర్భినీ స్త్రీలకు సామూహికంగా సాంప్రదాయంగా చీర,సారె ఇచ్చి గాజులు తొడిగి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు పోషణ మాసం వారోత్సవాలను ఖమ్మంలో ఘనంగా నిర్వహించామని, ప్రతీ రోజు ఒక్కో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన పోషక ఆహారం గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ఏ సమయాల్లో ఏ టీకాలు తీసుకోవాలి, ఏలాంటి మందులు, ఆహారపు అలవాట్లను గురించి అవగాహన కల్పించామని తెలిపారు. పోషకాహార లోపం లేకుండా, అంగవైకల్యం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని వారు అన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రచనకుసుమాలు.

- జిల్లాకవులను పరిచయం చేస్తున్న ఆకాశవాణి కొత్తగూడెం (ఎఫ్ఎం).
- శ్రీ శ్రీ కళావేదిక ప్రాయోజిత కార్యక్రమం.



**కొత్తగూడెం నవంబర్ 01 మీ వార్త ఆర్ సి:** ఆకాశవాణిఎఫ్ ఎం కొత్తగూడెం వారు ప్రతి శుక్రవారం ఉదయం ఏడు గంటల 15, నిమిషాలకు జిల్లాలో ఉన్న కవులను వారు రాసిన కవితలను ఈ కార్యక్రమం ద్వారా రేడియో కేంద్రానికి ఆహ్వానించి కవులచే కవితలు చదివించి వాటిని ప్రసారం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే చైతన్యవంతమైన సామాజిక స్పృహ కలిగి ఇవృత్తమున్న కవితలను ప్రసారం చేస్తూ కవులను ప్రోత్సహిస్తూ వారికి ప్రోత్సాహక పారితోషికం కూడా అందిస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు కవులు కవయిత్రులు పాల్గొని వారి కవితలను వినిపించడం జరిగినది, దీనితోపాటు ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో ఉన్న కవులను పరిచయం చేస్తున్న ప్రోగ్రాం హెడ్ కొలిపాక శంకర్రావు, ఆర్ జె కట్ట రామకృష్ణ కార్యక్రమాలు ముందుకు తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేస్తున్నావారు అభినందనీయులు, ఇందులో భాగంగా రామవరం ప్రాంతానికి చెందిన మహమ్మద్ ముస్తఫా తన కవితలను చదివిన రోజు ఆ కవిని ప్రోత్సహిస్తూ ఘనంగా సన్మానించారు ఆల్ ఇండియా రేడియో సిబ్బంది,

ఎండి ముస్తఫా గారి కవితలు ఈరోజు ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు ప్రసారం అవుతాయి మా శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమాలను విధి మీ అభిప్రాయాలను సూచనలు తూముల శ్రీనివాస్ 9397025027 నెంబర్ కి తెలియజేయగలరు.

## ఆసరా పెన్షన్ల వెరిఫికేషన్ గడువు మరో నెల పెంచాలి

- బిఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు

నేలకొండపల్లి అక్టోబర్ 01 మీ వార్త ఆర్ సి



నేలకొండపల్లి: ఆసరా పెన్షన్ల అప్లికేషన్ వెరిఫికేషన్ గడువును మరో నెల రోజుల పాటు పెంచాలని బిఎస్పీ నేరకొండపల్లి మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత అనేక సంవత్సరాలుగా వితంతు పెన్షన్, వృద్ధాప్య పెన్షన్, దివ్యాంగుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ లబ్ధిదారులు ఇలా ఆసరా పెన్షన్ల గురించి అప్లి కేషన్లు పెట్టుకొని ఎప్పుడు మాకు పెన్షన్ వస్తుందో అని అర్హులైన పేదలు ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో ఆసరా పెన్షన్ల వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి మంజూరు చేస్తామని ప్రభుత్వ ప్రకటనతో సంతోషించిన పేదలకు నేటి గడువు ముగుస్తున్న ఇప్పటివరకు ఎవరు కూడా మా దగ్గరికి వెరిఫికేషన్ కు రాలేదని ఇంకా అనేకమంది దిగులుతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కావున తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఇంకో 30 రోజుల పాటు పెన్షన్ల వెరిఫికేషన్ గడువును పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## ముచ్చర్ల లో వి బి జి రామ్ జీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నర్సరీ సందర్శన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు పర్యవేక్షణ

కామేపల్లి, అక్టోబర్ 1 మీ వార్త ప్రతినిధి :





కామేపల్లి మండలం ముచ్చర్ల లో వి.బి.జి. రామ్ జి పథకం కింద చేపట్టిన పనులను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం పరిశీలించారు. రామస్వామి గుట్ట చుట్టూ చేపట్టిన కందకాల తీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కూలీల భాగస్వామ్యం, పనుల పురోగతి,లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించారు.పలు సూచనలు చేశారు. అనంతరం నర్సరీని కూడా పరిశీలించారు.స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి.అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, ఉపాధి కూలీలు, ముఠామేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ ప్రణాళికల కోసం గ్రామసభలు





కామేపల్లి, అక్టోబర్ 1 మీ వార్త ప్రతినిధి :



వి బి జి రామ్ జీ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీకి కామేపల్లి మండలం లోని 24 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ధరావత్ సోంలాల్ గురువారం తెలిపారు.సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే సభల్లో గుర్తించిన అన్ని పనులకు ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.గ్రామసభలను విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ సభలలో పాల్గొనాలని కోరారు.

## ఎండీ కోర్సులో గోల్డ్ మెడల్‌కు అర్హత సాధించిన డాక్టర్ వినీలకు ఘన సన్మానం దమ్మపేట అక్టోబర్ 1 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

మల్కారం: గ్రామానికి చెందిన లక్కదాసుపల్లయ్య--పద్మావతి దంపతుల కుమార్తె డాక్టర్ వినీల ఎండీ (వీణ) కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకునే అరుదైన గౌరవానికి అర్హత సాధించారు. డాక్టర్ వినీల సాధించిన ఈ ఘనతతో మల్కారం గ్రామంతో పాటు ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వైద్య విద్యలో ప్రతిభ కనబరిచి అత్యున్నత స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్నూరుకాపు సంఘ నాయకులు, మున్నూరుకాపు సంఘ ప్రతినిధులు కలిసి డాక్టర్ వినీలను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ వినీల విద్యా రంగంలో సాధించిన ఈ విశిష్ట విజయంతో సమాజానికి గర్వకారణంగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. ఆమె భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ వినీల సాధించిన విజయం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, పట్టుదల, కృషి, విద్యపై ఆసక్తి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, మల్కారం సర్పంచ్, మల్కారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్ మరియు గ్రామ అధ్యక్షులు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, వనమాల సూరిబాబు, చిన్న శెట్టి సత్యనారాయణ, చిన్న శెట్టి సత్తిబాబు, చిన్న శెట్టి గోపి, మధు మరియు గ్రామస్తులు మున్నూరు కాపు మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు.

ఖమ్మం, అక్టోబర్ 01,మీ వార్త ప్రతినిధి.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఈ చట్టం రావటం వలన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను పారదర్శకంగా మరియు జవాబుదారీ తనంతో అమలు చేయుటకు ఈ చట్టం ప్రజల చేతుల్లో గొప్ప ఆయుధం లాంటిది అన్నారు. రాజ్యాంగ పీఠికను మరియు రాజ్యాంగ అంగాలైన శాసనసభ, పార్లమెంటు, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల గురించి వివరణాత్మక ఉదాహరణలతో ఊటంకించారు. కాలేజీ పూర్వ విద్యార్థి అయిన వారి సతీమణి సృజన పాటలతో మాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచి సామాజిక స్పృహను రేకెత్తించారు.కార్యక్రమ సభాధ్యక్షులు కాలేజీ ప్రిన్సిపాల్ డా. బానోత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు సమాచార చట్టం గురించి తెలుసుకుని సమాజం లో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వంజాకు లక్ష్మీనారాయణ రావు, డాక్టర్ సుబ్బారావు ప్రసంగించారు.మహిళా సాధికారత విభాగ కన్వీనర్ జి. సావిత్రి మాట్లాడుతూ 90వ దశకంలో ఖమ్మం విద్యార్థి లోకం సమస్యలపై ఎలా పోరాడేవారో ఎలా ఐకమత్యంగా ఉండేవారో,ఆనాటి చరిత్రని విద్యార్థులకు తెలియజేసి వారికి మార్గ నిర్దేశకం చేసినందుకు కమిషనర్ కి, వారి సతీమణికి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఏజే రామారావు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్యామల, అధ్యాపక అధ్యాపకేతరసిబ్బంది,విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు కు ఘన సన్మానం, వీడ్కోలు



కామేపల్లి, అక్టోబర్ 1 మీ వార్త ప్రతినిధి :



వైద్య ఆరోగ్య శాఖ లో కామేపల్లి ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహించి వైరా ఏరియా హాస్పిటల్ లో ఆయుష్ శాఖ కు బదిలీ పై వెళ్ళిన కొత్తపల్లి కృష్ణారావు ను డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు.
వైద్యశాల ఆవరణంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించి కృష్ణారావును ఘనంగా సత్కరించడం జరిగింది.
అదే విధంగా పదోన్నతి పొందిన హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,బదిలీపై వెళ్లిన డీపీఎంఓ బి.కృ ష్ణ, ఏఎన్ఎంలు యం.అరుణ, టి.తులసి, స్టాఫ్ నర్స్ పుష్పలత తదితరులను కూడా సిబ్బంది సత్కరించడం జరిగింది.అనంతరం సూపర్వైజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ 104 ఎఫ్ డి హెచ్ ఎస్ నుండి కామేపల్లి పీహెచ్ సీ కి వచ్చిన కొత్తపల్లి కృష్ణారావు అంకిత భావంతో ఫార్మసీ విధులు నిర్వహించడమే కాకుండా ఆహార నియమాలు, యోగా, ప్రాణాయామ శిక్షకుడు గా సంతృప్తికర మైన విధులు నిర్వహించారని,2024 లో ఆకస్మి క తనిఖీ కి వచ్చిన ఆనాటి జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి ప్రశంశలు అందుకోవడం జరిగిందని కొనియాడారు.

## పదోన్నతి పొందిన, బదిలీ అయిన వైద్య ఉద్యోగులకు ఘన సన్మానం





- విశిష్ట సేవలు అందించి వృత్తికే వన్నె తేవటం అభినందనీయం
- చేసే సేవలను బట్టే సమాజంలో తగిన గుర్తింపు
- అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే అందరి లక్ష్యం కావాలి
-సన్మాన మహోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి పిలుపు

**కామేపల్లి, అక్టోబర్ 1 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన, బదిలీ అయిన వైద్య ఉద్యోగులను గురువారం శాలువాలు కప్పి సిబ్బంది ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.జ్ఞాపికలను అంద జేశారు. సాంప్రదాయబద్ధంగా వీడ్కోలు పలికారు.
హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు సిహెచ్ఓ గా పదోన్నతి పై మహబూబాబాద్ జిల్లా ఉగ్గంపల్లి పిహెచ్సికి, డిపిఎంఓ బి.కృష్ణ ఖమ్మం డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆఫీస్ కు,నర్సింగ్ ఆఫీసర్ పుష్పలత గుండాల పీహెచ్సీకి, ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు వైరా పీహెచ్సీకి బదిలీ అయ్యారు. అదే విధంగా ఏఎన్ఎం టీ.తులసి కారేపల్లి మండలం గాంధీ పురం సబ్ సెంటర్ కు, ఏఎన్ఎం వి.అరుణ ఎంవి పాలెం పీహెచ్సీకి,సీనియర్ అసిస్టెంట్ అనురాధ బదిలీపై మెడికల్ కాలేజీకి వెళ్లడంతో వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ చేసే సేవలను బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.బాధ్యతయు తంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి వారు వృత్తికే వన్నె తేవటం అభినందనీయ మన్నారు.అందరికీ ఆరోగ్యమును అందించటమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని పిలుపుని చ్చారు.నిర్దేశించిన లక్ష్యాలను కూడా అధిగమిం చాలన్నారు.ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన మహోత్సవ, వీడ్కోలు కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి తో పాటు డాక్టర్ సుదీప్,సిహెచ్ఓ వెంకటలక్ష్మి,పీహెచ్ఎన్ స్వర్ణమార్త, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్లు రాధాకృష్ణ, నరేందర్, లక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఎస్ఓ టు జీఎంకు వినతి

- చెట్ల కొమ్మలు తొలగించాలి.. చెత్తాచెదారం నివారించాలి
- అర్హత ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ అందించాలి

**మణుగూరు, అక్టోబర్ 1 మీ వార్త ప్రతినిధి :** మణుగూరు సింగరేణి ఏరియాలో కార్మికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సామాజిక సేవకులు, సింగరేణి శ్రేయోభిలాషి కర్నే బాబురావు సింగరేణి ఎస్ఓ టు జీఎం డి. వెంకటరామారావు గారికి వినతిపత్రం అందజేశారు.

**రహదారిపైకి వాలిన చెట్ల కొమ్మలతో ఇబ్బందులు**

బొంబాయి కాలనీ నుంచి పీవీ కాలనీలోని సింగరేణి సొసైటీ హైస్కూల్ వరకు రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు రహదారిపైకి వాలడం వల్ల వాహనదారులు, సింగరేణి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా విధులకు వెళ్లే, విధులు ముగించుకుని తిరిగి వచ్చే కార్మికులకు ఈ కొమ్మలు ప్రమాదకరంగా మారాయని తెలిపారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలకు రహదారి వెడల్పు తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే స్థల పరిశీలన చేసి కొమ్మలను తొలగించాలని కోరారు.

**చెత్తాచెదారంతో అపరిశుభ్రత**



అదేవిధంగా సింగరేణి సొసైటీ హైస్కూల్ నుంచి సీతానగర్ రోప్‌వే లైన్ వరకు రహదారి ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయిందని, దీనివల్ల దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి దోమలు, ఈగలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రహదారి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు, భవిష్యత్తులో చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి నిరంతర పారిశుధ్య చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ ఇవ్వాలి సింగరేణి సంస్థ అభివృద్ధిలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కీలకమని కర్నే బాబురావు పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా అర్హత ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు వర్తించే చట్టాలు, ప్రభుత్వ నిబంధనలు, సంస్థ విధానాల ప్రకారం బోనస్ లేదా చట్టబద్ధంగా వర్తించే లాభాల వాటా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు తగిన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా కర్నే బాబురావు మాట్లాడుతూ, కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం తన సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్‌లోనూ కొనసాగిన హవా..

## 24 బిలియన్‌లు దాటిన యూపీఐ పేమెంట్స్..!

దేశంలో 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నది. సెప్టెంబర్ నెలలో కూడా యూపీఐ లావాదేవీలు పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి. 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్ నెలలో యూపీఐ లావాదేవీల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 23 శాతం పెరిగి 24.07 బిలియన్లకు చేరుకుంది. ఇక లావాదేవీల విలువ 18 శాతం వృద్ధితో రూ.29.37 లక్షల కోట్లుగా నమోదైంది. సెప్టెంబర్‌లో ప్రతిరోజూ సగటున 802 మిలియన్ల లావాదేవీలు జరుగగా వాటి విలువ సుమారు రూ.97,913 కోట్లుగా ఉంది. ఆగస్టు నెలలో నమోదైన 24.51 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే సెప్టెంబర్‌లో స్వల్ప తగ్గుదల కనిపించినా వార్షిక వృద్ధి మాత్రం బలంగా కొనసాగుతున్నది. ఇదే సమయంలో ఐఎంపీఎస్ ద్వారా జరిగిన లావాదేవీల విలువ కూడా 18 శాతం పెరిగి రూ.7.06 లక్షల కోట్లకు చేరింది. ఇదిలావుంటే రూ.2,000 దాటిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4% 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించాలన్న ప్రతిపాదనను వ్యాపారవర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్ర సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం చిన్న, మధ్యతరహా వ్యాపారులపై భారం మోపుతుందని, డిజిటల్ చెల్లింపుల స్వీకరణను దెబ్బతీస్తుందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. దీనికి నిరసనగా అక్టోబర్ 2న 'నో యూపీఐ డే' పాటించాలని అఖిల భారత వ్యాపారుల సమాఖ్య సహా పలు సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో




చాందినీ చౌక్ ఎంపీ, సీఏఐటీ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ నేతృత్వంలోని సుమారు 20 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమైంది. ఈ భేటీ తర్వాత వ్యాపార సంఘాలు తమ నిరసన పిలుపును ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించాయి. ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టతని చ్చింది. ఈ కొత్త ఛార్జీల విధానం కేవలం రూ.2,000 మిం చిన మర్చంట్ (పీ2పీ) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. దేశంలో జరిగే మొత్తం యూపీఐ మర్చంట్ లావాదే వీలలో 96 శాతానికిపైగా రూ.2,000 లోపే ఉంటున్నాయని, కాబట్టి అత్యధిక శాతం లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని వివరించింది. అంతేగాక నెలవారీగా రూ.1 లక్షవరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు కూడా ఈ ఎండీఆర్ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టంచేసింది.

# సెప్టెంబర్‌లో భారీగా జీఎస్టీ వసూళ్లు..

## వరుసగా మూడో నెలలో రూ.2 లక్షల కోట్లకు పైనే..!

జీఎస్టీ వసూళ్లు మరోసారి రూ.2 లక్షల కోట్లు దాటాయి. ఇప్పటికే జూలై, ఆగస్టు నెలల్లో రూ.2 లక్షల కోట్లు దాటిన స్థూల జీఎస్టీ కలెక్షన్స్.. సెప్టెంబర్‌లోనూ 14.7 శాతం పెరిగి రూ.2,03,521 కోట్లకు చేరాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో రూ.1,77,173 కోట్లుగా ఉన్న వసూళ్లతో పోలిస్తే ఈసారి గణనీయమైన పెరుగుదల నమోదైంది. వరుసగా మూడో నెలలోనూ జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లు దాటడం గమనించవలసిన విషయం. ఈ సెప్టెంబర్‌లో కేంద్ర జీఎస్టీ ద్వారా రూ.37,762 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ ద్వారా రూ.45,363 కోట్లు వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ వసూళ్లు రూ.1,20,396 కోట్లుగా నమోదయ్యాయి. సెటిల్‌మెంట్ల తర్వాత నికర జీఎస్టీ ఆదాయం 18.1 శాతం పెరిగి రూ.1,76,520 కోట్లకు చేరింది. దేశీయంగా వసూలైన జీఎస్టీ ఆదాయం కూడా పెరిగింది. సెప్టెంబర్‌లో ఇది 10.1 శాతం వృద్ధితో రూ.1,37,996 కోట్లకు చేరింది. దిగుమతులపై వసూలైన జీఎస్టీ ఆదాయం పెరగడం మొత్తం వసూళ్ల వృద్ధికి




దోహదం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి ఆరు నెలల్లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.12,46,278 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 11.6 శాతం వృద్ధి నమోదైంది. అక్టోబర్ 7న జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పెద్దగా పన్ను రేట్ల మార్పులు ఉండకపోవచ్చని అధికార వర్గాలు అంటున్నాయి